R.No.M.3152 Estd. 1930

# జమీన్ రైతు

ZAMIN RYOT
NELLORE . .

సంపుటం 15 సంచిక 10 | శుక్రవారం 12—5—44 నెల్లూరు. | వెల 0—1—0.

## డాక్టరు గారూ! తమరు కుదటపడండి.

గాంధీజీ అంత జబ్బులోగూడ చలోక్తులు మాన లేదు. ఆరోగ్యం విషయమైన ప్రశ్న అడుగుతూ తంతి పంపిన వియ్యంకుడు రాజాజీకి యిలా సమాధానం యిచ్చారు.

"డాక్టరుగారూ! తమరు కుదటపడండి!"

• • •

సోమవారం మౌనవ్రతదినమైనప్పటికీ పత్రికా విలేఖరులతో సౌంజ్ఞాపూర్వకంగా చలోక్తులాడారు.

## జుహూలో మహాత్ముని విశ్రాంతి

"డాక్టర్ గిల్డర్ బొంబాయివెళ్లి మిత్రులతో మాట్లాడి, మహాత్మునకు జుహూలో వాసయోగ్యమైన విశ్రాంతి భవనం ఏర్పాటు చేయించారు. గాంధీజీ గురువారం వుదయం పూనానుండి బొంబాయిమీదుగా జుహూకు బయలుదేరారు.

# "స్వతంత్ర భారత్‌లో స్వేచ్ఛా వాయువు పీల్చనిదే చావను"

## గాంధీజీకి కొరడా దెబ్బ!

గాంధీ మహాత్ముని విడుదలవార్త విన్నంతనే హైదరాబాదునుంచి సరోజినీదేవివచ్చి-

"మా పాపను మళ్ళీ పెంచటానికి నాకు యిదో అవకాశం చిక్కింది."

అంటూ, మహాత్మునిదగ్గర వాలింది.

సరోజినీ నాయుడుగారు వచ్చినప్పటి నుంచి "తనపాప"ను అమితమైన జాగ్రతతో కాపాడుతూ పోషించుకుంటూన్నది. గాంధీజీతో రాజకీయాలు, యుద్ధ విశేషాలు చర్చింతుతూండగా ఒక పెద్దమన్ను ఆమె బయటకు పంపినందుకు మహాత్ముడు కోపాన్ని కనబరచారు.

"చెప్పనియ్యండి. అన్నివిషయాలు తెలుసుకోవాలి, ఒకవేళ చచ్చిపోయేట్లయినా, అన్ని విషయాలు తెలుసుకొని మరీ చావాలి" అన్నాడు.

దానికి సరోజినీనాయుడుగారు ఏమీ కొంకకుండా యిలా సమాధానం చెప్పింది "ఏమంటే నాకేమి భయమనుకున్నావా? నీవే నా కుమారుడవైనట్లయితే, డాక్టర్ల ఆజ్ఞలు పాలించనందుకు, ఈపాటికి నాచేతుల్లో కొరడా దెబ్బలు తినేవాడవు" అని గాంధీజీని ప్రేమవాత్సల్యంతో గర్జించింది!



125 సంవత్సరాలు బ్రతుకుదు!

## సర్వాంగసుందరి స్వరాజ్యలక్ష్మిని కన్నులారా గాంచియే తీరుతాడట.

—:0:—

### మహాత్ముని మనోనిశ్చయం

విఖ్యాత మహారాష్ట్రీ ఆయుర్వేద వైద్యులు శ్రీ దివ్యాంకర్‌గారితో గాంధీజీ మొన్న బుధవారంనాడు తన మనోనిశ్చయాన్ని గురించి ఈవిధంగా తెలియ జేశారు.

"స్వతంత్ర భారతావనిలో స్వేచ్ఛా వాయువులు పీల్చి, స్వరాజ్య లక్ష్మిని కనుల పండువుగా గాంచనిదే ప్రాణం వీడదలచుకోలేదు"

"ఆయుస్సు మరో 25 సంవత్సరాలు అభివృద్ధి పరచే మందు ఏదైనా మీవద్దవున్నదా? వుంటే యివ్వండి" అని డాక్టరుగార్ని అడిగాడు బాపూజీ.

పండిత మాలవ్యా "శతాయుష్యం"అని దీవిస్తూ టెలిగ్రాం పంపితే మహాత్ముడు చిరుగబడ్డాడు. "నేను 125 సంవత్సరాలు బ్రదుకుతా.నూరేళ్లగాదు" అని జవాబుయిచ్చి "నా జీవితంలో మీరు తగ్గించిన ఆపాతికేళ్లు మీరు ట్రాన్సుఫర్ చేసుకోండి" అని మాలవ్యాను ఆయుల దీవించాడు!

పత్రికా విలేఖరులు రోజరోజు అధికంగా పర్ణకుటికి వస్తున్నారు. కాని కార్యదర్శి ప్యారీలాల్ వారికి ఇలా చెప్పారు. "మహాత్ముడు రావడు. ఆయన బ్రదికి తీరుతాడు. ఆయన్ను విశ్రాంతితీసు కోనియ్యండి"

## మళ్లీ అరెస్టు?

బొంబాయి హైకోర్టు యినస్పెక్టరు కన్నల్ భండారీగారు వస్తే "మళ్ళీ ఏమైనా అరెస్టు వారంటు తెచ్చారా?" అని ప్రశ్నతో స్వాగత మిచ్చారు గాంధీజీ.

## బాపూజీ 9 తేదీన బహిరంగ ప్రదేశంలో మాట్లాడాడు.

1942 ఆగస్టు 9 తేదీన బొంబాయి బహిరంగ సభలో మాట్లాడవలసిన బాపూజీ, ఎట్టకేలకు, జైలు నుంచి జబ్బుతో బయటకువచ్చి ఈనెల 9 తేదీన పూనాలో 'పర్ణకుటి' ఆవరణలోని బహిరంగప్రదేశంలో ఒక్కమాట మాట్లాడారు. 22 మాసాల నిర్బంధమైన పిమ్మట ఇదే ఆయన బహిరంగంగా మొదట మాట్లాడటం.

జనం గుమిగూడివుంటే వారి నుద్దేశించి "శాంతంగా వెళ్లిపొండి" అని వినమ్రతతో కోరారు, బాపూజీ జబ్బుపడిన మనిషిగాన, అనుకున్నట్లుగా పల్కలేకపోయారు. దగ్గరవున్నవారు మాట సరిగా వినిపించలేదు. ప్యారీలాల్ బాపూజీ మాటను బిగ్గరగా తెలియపరచారు.

# మన మహాత్ముడు మన మధ్యకు వచ్చాడు

(మా ప్రత్యేక విలేఖరి)

పూనా, మే 10.

ఈ 5 వ తేదీ అర్థ రాత్రివేళ, ప్రపంచాన్నంతా ఆకర్షించిన ఒకముఖ్యప్రకటనను భారతప్రభుత్వం న్యూ ఢిల్లీలో పత్రికా విలేఖరుల కందించింది.

అది:"గాంధీని అనారోగ్యకారణములవల్ల మాత్రమే రేపు వుదయం 8 గంటలకు ఆగాఖాన్ మందిరమునుండి విడుదల చేయుటకు ప్రభుత్వం నిశ్చయించింది" అను ప్రకటనే.

ఈ ప్రకటన విలేఖరులకిస్తూ, ఎలాంటి వ్యాఖ్య గూడచేయలేదు, మహాత్ముడు విడుదలౌతాడను ఈ శుభవార్తవిందుకుని విలేఖరులు సంబరంతో టెలిఫోను ఆఫీసుకు, టెలిగ్రాఫ్ ఆఫీసులకు పరుగెత్తారే కానీ వారి మనస్సులు కలవరపడుతున్నాయి మహాత్ముని ఆరోగ్యం ఎలావుందో అను ఆవేదన, ఆందోళనలతో.

మహాత్ముడు ఆగాఖాన్ మందిరాన్ని వుదయం 8 గంటలకు విడిచిపెట్టి, 1934మే మాసంలో, 21 రోజుల వుపవాసం సాగించిన పర్ణకుటి వైపుకు కారులో బయలుదేరాడు. డార్జీనిచేయూతనిస్తే కారులో ఎక్కి కూర్చోగల్గాడు మహాత్ముడు.

ఆగాఖాన్ భవనం విడిచేముందు, కస్తూరిబా, మహాదేవుల సమాధులపై పుష్పములు చల్లి మరీ బయలుదేరాడు మహాత్ముడు.

ఆ సమాధుల చుట్టూ, తెల్లటి రాళ్ల ప్రహరి గోడ కట్టబడి వుంది. ఆ దగ్గరనే వేపమొక్కలు గూడ నాటాడు మహాత్ముడు. ఇపుడు ఆగాఖాన్ మందిర యజమానితో "మహాత్ముని ప్రతినిధి ఒకరు రోజూ ఆసమాధులవద్దకువెళ్లి, అక్కడ పూలుపుంచుటకు" ఒక యేర్పాటు జరిగింది.

9 తేదీ వుదయం మహాత్ముడే స్వయంగావెళ్ళి పూలుపుంచివచ్చాడు గూడ!

8 తేది వుదయం మహాత్మునితోపాటు ఆ జైలులోనేవుంటున్న ఆయన కార్యదర్శి ప్యారీలాల్, డాక్టర్లు శ్రీమతి సుశీలనాయర్, యం.డి. గిల్డర్, ఆయన ఆంగ్ల శిష్యురాలు మిస్ మీరాబెన్ గారలుగూడ వదిలారు. విడుదలవార్త విన్నంతనే, ఉదయం 7 గంటలకే ఆగాఖాన్ మందిరం వద్ద జనంమూగారు. వారిలో డార్జీ సరిగూడ వుంది. జనసమ్మర్దంగావున్న రోడ్డునపోయి, దుమ్మంతా ముఖనకొట్టుకోకుండా, దుట్టు తిరుగు మరొకమార్గాన డార్జీ నిత కారులో అమె యిల్లయిన "పర్ణకుటి" చేరుకుని, పది సంవత్సరాల క్రితం ప్రాయోపవేశంచేసిన గదిలోనే మంచం మీద పరున్నాడు మహాత్ముడు.

ఆయనచేరిన 15 నిముషాలకు ఆయన బ్రతుకు అనుచరులుగూడా పర్ణకుటిచేరారు.

పర్ణకుటివద్ద వేలకువేలజనం మహాత్ముని దర్శనార్థం వేచివున్నారు. పర్ణకుటిచేరిన అరగంటకు డాక్టర్లు మహాత్ముని పరీక్షచేసి ఒక ప్రకటనచేశారు.

అందులో —

"ఏప్రెల్ 10 తేదీనుంచి మహాత్ముడు అస్వస్థతగావుంటున్నాడని, 14 తేదీన జ్వరం వచ్చిందని, 15 తేదీన వంట్లో గజగజవణుకు విపరీతమైన చలితోగూడ వచ్చిందని, ఆయన రక్తం పరీక్షించగా అందు మలేరియాక్రిములు జాస్తిగావున్నాయని, జ్వర తీవ్రతవచ్చినప్పుడల్లా మహాత్ముడు ఏవో అసామయంగా మాట్లాడుతున్నాడని, మూత్రపిండములు బాగా పనిచేయుటంలేదని, జైలు చిరునవ్వు చింద లాడుతున్నా, మానసికంగాను, శారీరకంగాను మహాత్ముడు చాలా నీరసించివున్నాడని, వారినిచూడ దలచిన మిత్రులెవ్వరూ ఆయన్ను కదిలించరాదని, ఆయన్ను సంపూర్ణంగా విశ్రాంతి తీసుకోనివ్వాలని" తెల్పారు.

డాక్టర్లు సలహా యిచ్చారేగాని, మహాత్ముడు డాక్టర్లను ధిక్కరించు తున్నాడు.

"నాకు మందులవసరం మానిలువద్దు. దాదాం జైలులో వున్నా నిత్యంయుద్ధనలేస్తే దాన్ని నేను కోరుకుంటాను" అంటున్నాడు.

అయినా డాక్టర్లు తమ ప్రయత్నాలను విడవకుండా, మహాత్ముని బలవంతపెడుతున్నారు. అంత జబ్బులోగూడా అన్ని విషయాలు తెలుసుకోవాలని ఆదుర్దాను చూపుతున్నాడు.

అలహాబాదునుంచి నెహ్రూ బిడ్డలు విజయలక్ష్మి పండిట్, హఠీసింగు.అమెభర్త, నెహ్రూ కూతురు ఇందిరా గాంధీ, ఆమెభర్త ఫిరోజ్‌గాంధీ,

(కొంచెం 6వ పేజీ)

**Announcement**

We take pleasure to announce the appointment of
MESSRS. KAVALI BROS., GUDUR (S. INDIA)
As our Travellers for the whole of Andhra
Desh as from 1st May, 1944.
Enquiries to them Direct
THE CENTRAL LABORATORY OF INDIA LTD.,
CALCUTTA.

## పెళ్ళి కట్నాలు.

తుంబూరు ఋ. 15.

పున్నేపల్లి గుబ్బలపూడి వెంకటసుబ్బానాయుడు గారి ప్రథమ కుమారుడు గాంధిగారికి గట్టమనేని వీరాస్వామి నాయుడుగారి ప్రథమ పుత్రిక జయలక్ష్మమ్మకును, కమ్మవారిపాళెం గుబ్బలపూడి వెంకటసుబ్బానాయుడుగారి కుమారుడు నాగభూషణంగారికి గట్టమనేని వీరాస్వామినాయుడుగారి ద్వితీయపుత్రిక కమలమ్మకు, రామనేని రంగప్పనాయుడుగారి కుమారుడు మునుస్వామి నాయుడుగారికి గుబ్బలపూడి వెంకటసుబ్బానాయుడుగారి ద్వితీయ కుమార్తె కృష్ణవేణమ్మకును 11-5-44 తేదిన తుంబూరులో జరిగిన వివాహ సందర్భమున మువ్వురు వరుల పక్షాన ఇచ్చినది మూడు రు 5/-లు కట్నం రు. 15/-

టి. వి. యస్. శర్మ రు 5.

మన అడ్వ టైరెక్టరు టి. వి. యస్. శర్మగారి మూడో అమ్మాయి వెంకటరమణయ్యగారికి నెల్లూరు కోట శ్రీరామశర్మగారి తనయ సామ్రాజ్య లక్ష్మమ్మ గారికి నెల్లూరులో 12-5-44 ఉదయం జరిగిన కల్యాణమున జమీన్‌రైతును దీవించియిచ్చినది రు 5.

పైవిధంగా జమీన్‌రైతు అభివృద్ధి నాకాంక్షిస్తూ కట్నములొసగిన దాతలకు కృతజ్ఞులము.

నర్వేశ్వరుడు వధూవరులకు ఆయురారోగ్యైశ్వర్యములిచ్చుగాత.

నెల్లూరు వెంకటాచలమానాయుడు,
పత్రికాధిపతి.

జమీన్ రైతు
12—5—44

## ముందంజ వెయ్యాలి.

అనారోగ్యకారణమువల్లనే గాంధీజీ విడుదల జరిగిందని ప్రభుత్వం ప్రకటించినా, యీ సమయంలో మహాత్ముని విడుదల భారతదేశముకే గాక, ప్రపంచ మంతటికీ ఒకదివ్యమైన శుభవార్త.

ప్రజలనేగాక, యీ ప్రభుత్వమునుగూడ ఆందోళన పరచిన మహాత్ముని ఆరోగ్యం, త్వరలో కుదుటపడు గాక యని ఆశించుచున్నాము.

అనారోగ్య కారణమువల్లనే విడుదల జరిగినా, యీ విడుదల అంతటితో నిలచిపోరాదు. జాతీయ ప్రభుత్వ స్థాపనకు దారితీయాలి.

నాయకులు అరెస్టయిన నాటి పరిస్థితులు యీనాడు మారినాయి. జపాన్ దండయాత్ర రానే వచ్చింది: వేరొకవంక దేశమంతటా కరువు, కాటకాలు విపరీతమైనాయి. ఇట్టి పరిస్థితులలో ప్రజాసేవకులు, ప్రజానాయకులు ప్రజల మధ్యనే వుండాలి. గాని వారికి జైళ్లు నివాసములుగారాదు.

అయితే వారు జైళ్లనుండి, ఆశయ విమురై బయటపడాలా? శ్రీమతి సరోజినీనాయుడుగారన్నట్లు "అగౌరవకరమైన మార్గాలు, పదవులు రాజీయత్నాలు తగవు. ఆశయ విముక్త నాయకులు బయటకొచ్చే దానికంటే నిరంతర్బంధంలో వుంటేనే మేలు" గదా.

మరి యిక మార్గములేదా?

నాయకుల అరెస్టుకు హేతువేమి? వారు చేసిన ఘోరాపరాధమేమి? "మీ రేఆశయాలకై కట్టుబడి యుంటున్నారో, ఆ ఆశయాన్నే భారతదేశంలో అమలు జరుపమనియే" కదా ఆగస్టు తీర్మానం ప్రశ్నించేది: ఆ తీర్మానము దేనికోసమో గదా వారి అరెస్టు: ఆ అరెస్టులు న్యాయసమ్మతమా? కాదు!!

## లోకాభి రామాయణం

—చండి జగన్నాథం—

మొత్తాన ప్రెయినాదారికి వచ్చింది. జర్మనీకి వుల్ఫ్రామ్ ఎగుమతులను బాగా తగ్గించి వేస్తానని ఒప్పందం చేసింది.

అయితే ఏం? 'దక్షిణలో వారదినేటితో ఏకాదశి' అన్నట్లుగా స్పెయిన్‌కావారది పోర్చుగల్‌లో జర్మనీ లాగుకున్నది: అదెట్లా అంటారేమో, వినండి.

మరి ఇనుములోనుండి ఇనుప, ఉక్కుపదార్థాలన్నీ తయారైనట్లుగా, వుల్ఫ్రామ్‌లోనుండి టంగ్‌స్టెన్ వస్తుంది. యుద్ధసామగ్రికి టంగ్‌స్టెన్ అత్యంతావసరం. వుల్ఫ్రామ్ గనులు పోర్చుగల్ ఉత్తర భాగం నిండావున్నవి. ఈ గనులలో చాలాభాగం బ్రిటిష్ కంపెనీల పెత్తనం. అయినప్పటికీ, వుల్ఫ్రామ్ మాత్రం బ్రిటిష్‌వారికి అక్కడనుండి లభ్యం కాదు.

"పోర్చుగల్‌నుండి వుల్ఫ్రామ్ బ్రిటనుకుపోయిందా, ప్రాణం తీస్తా" అని జర్మనీ పోర్చుగల్ పెద్దలను బెదిరించింది. పోర్చుగల్ నియంత డాక్టర్ సలాజార్ ఈ బెదిరింపును లక్ష్యంచేయలేదు. జర్మనీ తియ్యానికి కాలుదువ్వితే, లడాయికి "నేమాతయారే" అని అతడు జర్మనీ నియంతకు మర్యాదైన ప్రత్యుత్తరం పంపాడు.

షహబాష్! సలాజార్! అని బ్రిటన్ ఆనందములో ఉప్పొంగి తన కోడె చీపును చరిచింది. ఇంతలోమళ్లీ బ్రిటన్ సమస్యనంతటినీ పునః పరిశీలన చేసిచూడగా, సలాజారును ప్రోత్సహించటం మంచి పనికాదని తోచింది.

సలాజార్ వెంటెంటనే పచ్చి గుర్రపు జర్మనీ పోర్చుగల్ ఉత్తరభాగాన్ని ఆక్రమించి వేస్తుంది. ఆ సమయంలో పోర్చుగల్ సంరక్షణకుగాను అక్కడకొక యుద్ధ రంగాన్ని నెలకొల్పడానికి తనకు శక్తి గలదని బ్రిటన్ విశ్వసించలేదు.

అందుచేత జర్మనీతో బ్రిటన్ రాజీపడక తప్పలేదు. బహిరంగంగా మార్కెట్టులో కొంత వుల్ఫ్రామ్ విక్రయమవుతుంది. (దానిలో ఒక భాగాన్ని కొని వేయడానికి జర్మనీ వ్యాపార సంస్థల ఏజెన్సీలు వసిస్తం.) మిగత వుల్ఫ్రామ్ సర్వం జర్మనీకి పోయి తీరవలెను. ఈ షరతులకు బ్రిటన్ అంగీకరించక తప్పిందిగాదు, స్థానబలిమి కాని...... ఏమి!"

ఈ అంతర్యం అందరికీ తెలియదు. కనుకనే హెడ్రి కేబెల్ బయటపెట్టినాడు. ఇంతచేసినా జర్మనీకి అవస్థ తప్పలేదు.

ఆగస్టు తీర్మానం మిత్రయుద్ధాశయాలకు, బ్రిటిషు సామ్రాజ్యవాదుల చిత్తశుద్ధికి ఒరగీటురాయి.

కాని ఆగస్టు తీర్మానం పునసంహరించుకొని, క్షమార్పణ కోరాలను నిగర్వంతోకూడిన విజయోన్మాదమునకు అవకాశంలేదు. ఆ వైఖరి పీడి, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం పాటించి, వెన్వెంటనే.

ఇతర నాయకులందరినీ బేషరతుగా విడుదలచేసి, భారతదేశముతో రాజీపడుటకు సంసిద్ధం గావాలి,

అస్సాంలోనే జపాను కొట్టబడిన యీ సమయంలో యేమాత్రం ఆలస్యం జరగరాదు, క్రిప్స్ పలికపటనాటక మాడటం తగదు.

ప్రజలను దేశరక్షణకు పురోత్సాహపరచగల్గు, కాంగ్రెసుకోరిన జాతీయప్రభుత్వమును వెంటనే ఏర్పరచు విషయమై సుస్పష్టంగా బ్రిటన్ ప్రకటనచెయ్యాలి.

బ్రిటిష్ ప్రభుత్వంచేసిన తప్పిదాలను సరిదిద్దుకొనుటకు, తమ చిత్తశుద్ధతను ప్రకటించుకొనుటకు గాంధీజీ విడుదల ఒక మహత్తరావకాశం! పంతముకు నిలబడి, ఈమహదావకాశాన్ని జారవిడుచుచో, గాంధీజీ విడుదల గూడ భారతదేశాన్ని సంతృప్తిపరచక పోగా, భారతీయ ద్వేషాగ్నిని ప్రజ్వరిల్ల చేయుటకే కారణమౌతుంది. ప్రజాశక్తికి మహాత్ముడు గూడ తలయొగ్గక తప్పదు. అనాడు బ్రిటనుకు పరమ మిత్రుడగు గాంధీగూడ, బ్రిటనులందా రముజయాట పరిటంతో, బ్రిటనుకు ప్రబలవిరోధియై, 'తమ మిత్రుతె శత్రుపాల తత్వము సుమతీ' అనవచ్చు.

కాన సామ్రాజ్యవాదులు వెంటనే జ్ఞాన చక్షువులు తెరచి, గాంధీజీ ఆరోగ్యంకోలుకోగానే, అందరు కాంగ్రెసు నాయకులను బేషరతుగా విడుదలచేసి, జాతీయ ప్రభుత్వ స్థాపనకు ముందంజ వేయాలని హెచ్చరించు చున్నాము.

## రాజాజీ వ్యామోహం

క్రిప్స్ 1942 మార్చిలోచేసిన నేరం ఏమిటో ఏదుగుదురా: స్వతంత్ర దేశపు మంత్రిమండలివలె మైత్రీయుకార్యవర్గం వ్యవహరించగలదని మొదటచెప్పి, పిదప వాగ్దాన భంగం చేయడంకాదు. కాంగ్రెసు కోర్కెను అపార్థంచేసి లోకానికి చాటడంకాదు—మిత్రులనవలెనచ్చి, నమ్మించి, చివరకు మోసపుచ్చి, మనపై శత్రుపక్షం వహింపడం కాదు—పార్టీనాయకులతో సంప్రదింపులతో కాలయాపనచేయక, తన ప్రతిపాదనలను వివిధ రాష్ట్రీయ, కేంద్రశాసనసభలందు చర్చకు రానీయక పోవడం: నమ్ము నమ్మకపో, ఇదే రాజాజీ విశ్వాసం.

కానన సభలలో వుండేవి పార్టీలు కావా: పార్టీల అమోహంలోపడి, సభ్యులు ఏకకంఠంగానైనా అభిప్రాయాన్ని తెల్పగలరా? పార్టీ డిసిప్లిన్ అక్కడ మాత్రం అదృశ్యమవుతుందా?

ఈమాట ఒక మాజీ ప్రధాని చెప్పారు గనక సరిపోయిందిగాని, సీతో, నేనో గనక అముక్కొనివుంటే, "ఓరి, వెర్రి వెంగళప్పా!" అంటారా, అనరా?

# జపాను చిక్కున పడ్డది.

## రెండవరంగం అంటే జర్మనుల గుండె జలదరింపు!

—మా అంతర్జాతీయ విలేఖరి.

### అస్సాం - బర్మా రంగం

అస్సాంలో అన్ని రంగాలలోనూ యుద్ధపు ఉక్తి అధికంగానే ఉంది. ముఖ్యంగా కోహిమా ప్రాంతములో. ఈ కోహిమా 5 వేల అడుగుల ఎత్తు ప్రదేశము, ఇక్కడ మణిపూర్‌రోడ్డు అని సామాన్యంగా పిలువబడుతుండే దిమాపూర్-ఇంఫాల్‌రోడ్డు తూర్పు నుంచి దక్షిణమునకు వంపుతిరుగు చేస్తుంది., ఈ కోహిమా దిమాపూర్‌నుంచి 46 మైళ్ల దూరంలోనూ ఇంఫాల్‌నుంచి 90 మైళ్ల దూరంలోనూ ఉంది. ఈ వంపునకు ఒకవైపు నాగాజాతి జనులుండే కోహిమాగ్రామముంది. ఇక్కడి జనాభా 4 వేలు. కోహిమా ప్రాంతంలో ఇది అధికతర భాగం, రోడ్డుకు మరో వైపున కొన్ని కొండలు కొండ వరుసలూ ఉన్నవి. మొదట ఈ ప్రాంతంలో మూడువంతులలో రెండు వంతులు జపాన్ చేతులలో ఉండె, ఇపుడు సగానికి పైగా మనవారి చేతుల్లోకి వచ్చివేసింది.

ఇక్కడ యి స్వల్ప విషమ యుద్ధం జరుగుతూన్నా, పరిస్థితుల్లో ఏమీ మార్పు కలుగలేదు. ఇంఫాల్ మైదానంలో యుద్ధం పెనుగనటకగా ఉంది. బిషెన్‌పూర్‌కు దక్షిణంగా రెండు మైళ్లదూరంలో వుండే ఒక గ్రామంనుంచి జపానువారిని మనవారు తరిమివేశారు. పాలెల్-తామూరోడ్డులో పాలేల్‌కు ఈశాన్యంగానున్నూ, దక్షిణంగానున్నూ మనసేనలు పురోగమించి జపానువారిని తరిమివేస్తూన్నవి. అరకాన్ రంగంలో జపానువారికి అనేక నష్టాలను కలిగించారు. అంతే కాకుండా మయూవర్వత శ్రేణివద్ద జపానువారి ప్రతిఘటనను ఎదుర్కొవడానికోసరమని బుతిడాంగ్‌ను మనవారే ఖాళీచేశారు. ఉత్తర బర్మాలోకి చైనానుంచి వస్తూన్న స్టిల్‌వెల్ సేనలు వర్షపాతం అధికంగాఉన్నా మోగాంగ్‌నది ప్రాంతంలో ముందుకు వస్తూన్నాయి.

### నావికా యుద్ధాలు

హిందూ మహాసముద్రంలో జపాను నావల ఉక్తి డియిప్పుడు తగ్గిపట్లున్నది. హిందూ మహాసముద్రాన్నుంచి పసిఫిక్ మహాసముద్రానికి దారితీసే మార్గానికి సింహద్వారంగా ఉంది, ఇన్నాళ్ళూ జపానువారి నావికాశ్రయంగా మిత్రమండలికి నష్టం కలిగిస్తూండిన సాబాంగు నావికాశ్రయం మనవారి ధాటికి గురి అయింది, నికోబారునకు వెయ్యి మైళ్లు తూర్పుగా ఉంటూ, సింగపూర్‌కు వాయువ్యంగా 608 మైళ్లదూరంలో మలాకా జలసంధికి ఆరుపుల ఉంటూ కొంటూ సుమాత్రా ద్వీపపు వాయువ్యాగ్రంలో ఈ సాబాంగుఉన్నది. దీని ఆధారంగా అండమాను ద్వీపాలకూనూ,నికోబార్ ద్వీపాలకూనూ ఉండూండే జపాను బలాలకు సరఫరాలు సాగుతుండేవి. నికోబారు ద్వీపాలు ఈ ప్రదేశానికి 130 మైళ్ల వాయవ్యంగా ఉన్నవి. ఈ యుద్ధంలో జపానువారిని ఆదరువు పట్టుకొన్నారు.

పసిఫిక్ రంగంలోనూ న్యూగినీలోనూ అమెరికనులు ఆస్ట్రేలియన్లూ చేస్తూండే యుద్ధాల మూలంగా జపానువారి రక్షణస్థానాల్ని దగ్గరల్లాతూ స్పష్టంగా అందరూ భావిస్తున్నారు. దీనివల్ల ఆర్థికంగా జపానువారికి తీవ్రనష్టాలు కలిగినవి. జపానువారి ఆధీనంలోఉండే మాండేటరీ ద్వీపాలు నావికాశ్రయాలూ సైమానికదళ కేంద్రాలూ మాత్రమే కావు. జపానువారికి ముడిసరకులు యిక్కడనుండే వస్తూన్నవికాబట్టి జపానుఆర్థికచిక్కులకు ఈనావికా యుద్ధాలు మూలంగా ఉంది. నావల ప్రయాణం జపానువారికి చాలకష్టమయింది.

### యూరప్ రంగం

రష్యా రంగంలో రష్యనులు జర్మనీకివ్యతిరేకంగా చేస్తూండే యుద్ధం కొన్నాళ్లు మందగించింది యిప్పుడిప్పుడు అధికమౌతూన్నది. జర్మనుల ఆధీనంనుంచి సెబాస్టపోల్ నావికాశ్రయాన్ని రష్యనులు వశపరచుకొన్నారు, 8 నెలలుగా యుద్ధంచేసి జర్మనులు లోగడ జులై 1942 లో దీనిని వశపరచుకొన్నారు. ఇప్పుడు సెబాస్టపోల్ రష్యన్లకు వశమవ్వడంవలన నల్లసముద్రంలో రష్యన్ల నౌకాబలం అవిచ్ఛిన్నంగా సాగడానికి వీలౌతుంది. క్రిమియారంగమునుంచిరష్యన్లకు లొంగిందన్నమాటే. ఇటలీ రంగంలోకూడా కొంత చంచలనంకనబడుతూంది. యూరోప్‌పై దండయాత్రకు నాంది ప్రస్తావనగా మిత్రమండలి విమానాలు యూరోపులోని ఫ్రాన్స్, హాలండు, బెల్జియం యిత్యాది ప్రాంతాలపైన దాడి చేస్తూన్నవి. ప్రతిరోజు వేలకొలది విమానాలు ఇంగ్లీషు ఛానల్‌లో జర్మను సరపరా నౌకలను కొన్నింటిని అరికట్టినాయి. యూరోపులో ఏ ప్రాంతంలో ఏ విధంగా దిగుతారో అని జర్మనులుభయపడు తూన్నారు, వీరి అదుర్దా వీరివల్ల చలామణి అవిఅవుతే వీరివాక్యంలో ప్రతిబింబిస్తూన్నవి, కాని ఇంకా రెండోయుద్ధరంగం ఏర్పడలేదు.స్టాలిన్‌మేడే సందర్భంగా 2వ రంగంమాట ప్రస్తావించినా ఇంకు విషయమై రష్యానుంచి చూపిస్తూండే ఆ దుర్గాను చూపించడంలేదు. స్వయంగా తను రాజ్యాన్నిగెల్చిం తరువాత ఇక భయంలేదని అనుకొన్నట్లుగా చేస్తుంది. జర్మనీపై అధిక ఉత్తరి కలిగించిపైయును మాదిరిగా మార్చడానికి మిత్రమండలి వారు కాయకష్టంతో ప్రయత్నిస్తూన్నారు. ఇందులో వీరు సఫలీకృతులైతే యూరపులో జర్మనీ పని తీరినట్లే.

11-5-44.

## స్టాలిన్ చలవ
## 10
## "కోలనార్"

1922 లో రష్యా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిత్వమును సాధించిన కామ్రేడ్ స్టాలిన్ పార్టీలో విశేషమైన పలుకుబడిని సాధించుకున్నాడు. రష్యా కమ్యూనిస్టు పార్టీలో రెండు ముఠాలు వుంటూవచ్చాయి మొదటినుంచీ. ఒకముఠాకు జినోవైవ్, కామనేవ్, స్టాలిన్‌లు నాయకులు. రెండవ ముఠాకు నాయకుడు ట్రాట్స్కీ. లెనిన్ జీవించియున్నంతకాలం, ఈరెండు ముఠాలమధ్య భేదాలను సర్దుబాటు చేసుకుంటూ, అందరినీ ఒక్క మార్గాన నడుపుతూవచ్చాడు. కాని 1924 జనవరిలో లెనిన్ మరణానంతరం పార్టీలోభేదాలు ముందుకువచ్చాయి. పార్టీ అధిపత్యం తన చేతిలోవున్నందున, పార్టీ దిసిప్లిన్ విధానం వగైరాలన్నీగూడ, అధికారవర్గమును విమర్శించే వారు పైకిరావడానికి వీలులేనివి గాబట్టి, స్టాలిన్ ముఠాయే చిరస్థాయిగా పెత్తనంలో వుండగల్గింది.

1923 లోనే ట్రాట్స్కీ తీవ్ర దుండ బద్ధలుగొట్టినట్లు బయట పెట్టేశాడు. "రష్యాలో కమ్యూనిస్టు పార్టీ గాక ముగ్గురు వ్యక్తులుమాత్రమే అధికారంలో వున్నారని. ఆ ముగ్గురు వ్యక్తుల కనుసన్నలలోనే రష్యా దేశమంతా వుండవలసిన దుస్థితి సంభవించిందని. వీరి ఆటలకే తాళం వేసేదిగా కొమింటార్న్ తయారయింది"ని ట్రాట్స్కీ ఆందోళన ప్రారంభించాడు. 1917 లో రష్యా విప్లవాన్ని ఏ ముగ్గురు వ్యక్తులైతే ప్రతిఘటించుటకు వుద్యుక్తులయ్యారో, ఆ ముగ్గురు వ్యక్తులచేతులలోనే రష్యా పార్టీయేగాక కొమింటార్న్ గూడ ఆటబొమ్మ అయిపోయినదని. వీరి చేతి చలవవల్లనే 1923 లో జర్మనీ విప్లవం నాశనమయిందని సవాల్ విసిరాడు.

జర్మనీ విప్లవం.

జర్మనీ విప్లవం విషయం ఇక్కడ క్లుప్తంగా ఆలోచించుదాం.

1920 లోనే అన్నివిదేశాల సంయుక్త ప్రతిఘటనను విజయవంతముగా ఎదుర్కొన్న రష్యా, ఇంకా శత్రుసేనలను తరుముకుంటూ పోలెండులో ప్రవేశించింది. అది జర్మనీ, ఇటలీ మున్నగు పారిశ్రామిక దేశాలలో విప్లవాలు ప్రజ్వరిల్లుటకు తోడ్పడునేమో అను ఆశతోనే. కానీ అది జరగలేదు. అందువల్ల 'విప్లవం' మాట వదలి, రష్యా మరామత్తుకు దిగాడు లెనిన్. అందువల్లనే, నూతన ఆర్థిక ప్రణాళిక అనుపేర "స్టేట్ కేపిటలిజం" ప్రవేశపెట్టాడు.

# జర్మన్ విప్లవం నాశనమైంది.

అప్పటికి రష్యాపై విదేశీదండయాత్ర పోయింది. రాపల్లో సంధిప్రకారం జర్మనీ ప్రభుత్వంతో స్నేహితాన్ని నెలకొల్పుకొంది. ఇతర ధనికవాద దేశాలన్నీ రష్యా విషయంలో జోక్యం కల్పించుకొనే స్థితిలోలేవు.

ఇట్టి పరిస్థితిలో మూడవ ప్రపంచ కాంగ్రెస్ జరిగింది. రష్యా విప్లవంతో కొమింటార్న్ దాక్షత తీరిపోయినట్లు తలంచి అన్ని దేశాలలోను కమ్యూనిస్టు పార్టీలు, యితర కార్మిక పక్షాలతో కలసి, కార్మికుల ఆర్థిక హక్కులు సాధించు విషయంలో కృషిచేయాలని, విప్లవంమాట వద్దని, యితర కార్మిక పక్షాలతో కలసి. ఎన్నికలలో పోటీచేసి కార్మిక ప్రభుత్వాలు నెలకొల్పుటకు కృషిచేయాలని సూచించింది. ఈ విధంగా విప్లవ దృక్పథమునువీడి, యుద్ధానికి పూర్వపు రెండవ ఇంటర్నేషనల్ విధానములోకి దిగజారింది. అయినప్పటికి పదజాల ప్రయోగం, మరొకవంక రష్యా విప్లవవిజయం ఈ రెండుమాత్రం కొమింటార్న్ హాస్యజనకుపోకుండా నిలబెట్టి కార్మికుల నాకర్షించగల్గుతూ వచ్చినవి.

పార్టీ అధికారవర్గము సూచించిన పాలసీని ఏ మాత్రం శంకించినా, ప్రశ్నించినా, అట్టివారిని బోల్షివిక్ విద్రోహి, పార్టీ విద్రోహి అని పేరుపెట్టి, నాశనం చేయబడదగిన వారని చిత్రించి, అధికారాన్ని డిసిప్లిన్ పేర నిలబెట్టుకోగల్గారు.

1921 మార్చిలో జర్మనీలో తిరుగుబాటు జరిగింది. అది సంఘటితమైనదిగాదు, అది ఓడిపోయితీరుతుందని జర్మన్ కమ్యూనిస్టు ప్రముఖుడు 'పాల్ లెవీ' ముందే జోస్యం చెప్పాడు. ఈయన మాటనే కొమింటార్న్ హాయపరచిందిగానీ అదే కొమింటార్న్ అదే సమావేశంలో 'పాల్ లెవీ'ని పార్టీనుంచి తొలగించేసింది: ఎందువల్ల: కొమింటార్న్ కార్యవర్గం చేస్తున్న తప్పులను బయట పెడుతున్నందున, రష్యాచేసే ప్రతిదానికి 'హూహూ' అని తలవూపనిరాకరించినందున ఆయన బర్తరఫ్ జరిగింది.

క్రొత్త నాయకుడు 'బ్రాండ్లర్' నాయకత్వమున జర్మన్‌పార్టీ, కొమింటార్న్ ఆజ్ఞలకు బద్ధమై కార్యరంగంలోకి దిగింది. రూర్ జిల్లాను ఫ్రాంసు ఆక్రమించుకుంది. దేశమంతటా ఇన్‌ఫ్లేషన్ ఆవరించింది. ఈ అదనులోగూడ కొమింటార్న్ ఆజ్ఞాబద్ధమైన జర్మన్‌పార్టీ విప్లవ నినాదం యివ్వలేదు. ఇతర కార్మిక పక్షాలతోకలసి యునైటెడ్ ఫ్రంటు పాలసీనే అనుసరించారు. రెండు రాష్ట్రాలలో (శాక్సనీ, తూరింగియా) కమ్యూనిస్టుల సహాయంతో సోషల్ డెమొక్రట్లు ప్రభుత్వ పెత్తనానికి వచ్చారు. కమ్యూనిస్టులుగూడ కొన్ని మంత్రిపదవులు చేపట్టారు. ఇదే విధంగా జర్మనీ అంతటా లేబర్ ప్రభుత్వాలు వస్తాయని ఆశించారు. జర్మన్ పార్టీలో ఒకబృందం "యీ అవకాశాన్ని తీసుకొని విప్లవం సాగించాలి" అని పరిస్థితులను మాస్కోకు నివేదించుకున్నారు కానీ మాస్కో మూకీభావము వహించింది. కార్మికుల దేశవ్యాపితసమ్మె ఫలితంగా కన్సరేటివ్ 'కూనో' ప్రభుత్వంపోయి, స్ట్రెసిమాన్ ప్రభుత్వంలోకి వచ్చారు. ఫ్రెంచివారు రూర్, రైన్‌లాండు జిల్లాలలో నిలకడ కుదుర్చుకున్నారు. బవేరియాలో హిట్లర్ బృందపు తిరుగుబాటుకు ప్రయత్నాలు జరుగుతూన్నాయి. ఇలా జర్మనీలో అంతర్యుద్ధ సూచనలు పొడసూపినాయి.

అప్పుడు నిద్రలేవటం మొదలెట్టారు బోల్షివిక్కులు: విప్లవం సాగించాలని పట్టుపట్టారు. కాని రష్యా వుత్సాహం చూపలేదు. రష్యా జర్మన్ మధ్య తరగతి ప్రభుత్వం అయిన 'స్ట్రెసిమాన్' ప్రభుత్వముతో స్నేహసంధి చేసుకుందిగదా: ఇక తనకేం: అయినా విప్లవసూచనలు పొడసూపితే అవకాశం జారవిడువక వలితం కొట్టెయ్యాలని, కొమింటార్న్ తలంచింది. గాని యింకా యునైటెడ్ ఫ్రంటు పాలసీ ననుసరించి లేబర్ ప్రభుత్వం అంటూనే కాలయాపన చేస్తు వచ్చింది. ఈ పరస్పర విరుద్ధపాలసీ ఫలితంగా, ప్రజాబాహుళ్యంతో సంబంధంలేని "రహస్య విప్లవసమితి," ద్వారా ప్రయత్నాలు చేస్తూవచ్చారు. ఫలితం: కుట్ర బయటబడింది. శాక్సనీ, తూరింగియాలలోని కార్మిక ప్రభుత్వాలు ప్రతిఘటన అంతగా లేకుండనే రద్దు చేయబడ్డాయి. హాంబర్గులో లేచిన సాయుధ తిరుగుబాటును పోలీసులు అణచివేశారు. ఈవిధంగా జర్మనీ విప్లవం నాశనమయింది. దీనికి ఎందరు ఎన్ని కారణాలు చూపినా, ఒకటి మాత్రం అందరూ అంగీకరించి తీరవలసిందే. రెండు సంవత్సరాలుగా విప్లవమేఘాలు ఆవరించినా, కమ్యూనిస్టులు కనుగొనలేదు. 'రష్యామీదే భారం' అని కూడుకున్నారు. విప్లవం చెలరేగబోయే సమయాన ప్రజాబాహుళ్యంతో సంబంధంలేని కుట్రలు మాత్రం సాగించారు రష్యా అనుమతిమీద: స్వతంత్రించి వ్యవహరించేయలేక. రష్యా నడిపినట్లు నడుచుకున్నదాని ఫలితం ఏమిటో యీ 1923 జర్మన్ విప్లవం చెప్తూంది. ఇదయినసిమ్మట యిక విప్లవ ప్రస్తావనే రాలేదు యూరపులో:

ఇందులో స్టాలిన్ చలవయేముంది: అంటారేమో: 1923 లోనే లెనిన్ మంచమెక్కాడు. కొమింటార్న్ పగ్గాలన్నీ స్టాలిన్ చేతుల్లోనే వున్నాయి.

---


యోగరత్నాకరము

ప్రథమ ద్వితీయ సంపుటములు 13-0-0

( ఖర్చులు ప్రత్యేకము )

అత్రము :
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం
దండువారిపేట, : : నెల్లూరు.

ఈశ్వర్యు
రత్నపురుష లేహ్యం
బలము, యౌవనముకు
(అన్నిషాపులలోను)

నాణ్యమునకు —
నవ నాగరకతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ మార్టు :
ఎస్‌ప్లనేడ్ ట్రంకురోడ్డు
మదరాస్ : : నెల్లూరు


---

ఆహార సమస్య ★ కె. యల్. సింహా

# దొంగమార్కెట్లు, రవాణా సమస్య మాత్రమే ధరల పెరుగుదలకు కారణం కాజాలవు.

మన దేశములోపండే పంటలు పదకొండు కోట్ల మందికే కడుపునిండా, పుష్టికరంగా తిండే నరిపోతుందని గతవారం తేల్చుకున్నాం. అయినప్పటికీ ఆబోజనాన్నే 40 కోట్లమంది ప్రజలు సర్దుకోవాల్సి వచ్చిందని, దానికి కారణం మన దేశ ఆర్థిక దౌర్భాగ్యస్థితియే అని తెలుసుకొన్నాం. ప్రాణం నిలుపుకోటానికి అవసరమైన అకాస్త గంజిగూడ కొరక్క బెంగాల్‌లో 50 లక్షలమంది, మలబార్ జిల్లాలో సరియైన తిండిలేక రోగాలకులోనై 20 వేల మంది దాకాను, యిట్లే యింకెన్నో ప్రాంతాలలోనూ ప్రజాబాహుళ్యం ఆహారసమస్యకు ఎరఅయింది. ఈ యుద్ధకాలంలో, యీపై పరిస్థానికి కారణం (1) రవాణా సమస్య (2) ధరలు పెరుగుదల అని యెవరిని అడిగినా ఠక్కునగా చెప్పేస్తారు. ఈవారం యీ విషయాల గురించి చర్చించుదాం.

సప్లయి : డిమాండు.

రవాణా చిక్కులవల్లనే ధరలు పెరిగాయా: నెల్లూరుజిల్లానే తీసుకుందాం. నెల్లూరు జిల్లా "సర్‌ప్లస్ జిల్లా" అన్నారు. అంటే, యీజిల్లాలో పండే ఆహారపదార్థాలు, యీజిల్లా ప్రజలకు సరిపోవటమేగాక, యింకా అధికంగా వుంటుంది అని అర్థం. ప్రక్కనేవున్న కర్నూలు జిల్లాను తీసుకుందాం. అది "డెఫిసిట్ జిల్లా" అంటే ఆజిల్లాలో పండే పంటలు ఆజిల్లా ప్రజలకు చాలవన్నమాట. వారు యితర జిల్లాలమీద ఆధారపడవలసి వుంటుందన్నమాట.

సామాన్య ఆర్థికసూత్రం ఏమిటంటే-ఒక వస్తువు యొక్క ధర దానిసప్లయి. డిమాండులమీద ఆధారపడివుంటుంది. బియ్యం సప్లయి తగ్గి, బియ్యంకొనేవారి సంఖ్య ఎక్కువగావుంటే, అనగా ధనికవాద యుగంలో అక్కడ బియ్యందర పెరుగుతుంది. అదేవిధంగా సప్లయి ఎక్కువగావుండి, కొనేవారి సంఖ్య తక్కువగావుంటే, దానిధర తగ్గితీరాలి. ఇది సామాన్య లోకజ్ఞానంతోగూడిన ఆర్థికసూత్రం.

దీని ప్రకారంచూస్తే బియ్యంధర, బియ్యంకొనేవారు ఎక్కువగావుండే కర్నూలు జిల్లాలో పెరిగితీరాలి, ధాన్యం అధికంగా పండించి, కొనుగోలుచేసే వారి సంఖ్య తక్కువగావున్న నెల్లూరు జిల్లాలో బియ్యం ధర తగ్గాలి అన్నమాట.

కాని అనుభవంలో అట్లు జరిగిందా? జరుగుతున్నదా: లేదు. నెల్లూరు జిల్లాలోనూ బియ్యంధర పెరిగింది: దీనికి కారణమేమి: యీ ఆర్థికసూత్రం ఏమయింది?

కాబట్టి సరుకు అధికంగా వున్నంతమాత్రానే ఈ యుద్ధకాలంలో ధర తగ్గదని తేలింది.

దొంగమార్కెట్లు.

ఆకేమి హేతువు: వ్యాపారాన్నంతా తమ చేతుల్లో పెట్టుకొని, మార్కెటు ధరలను తమ యిష్టమొచ్చినట్లు మార్చేయగల వ్యాపారస్తులే యీధరలు పెరుగుదలకు కారణమని మరొకసాకుచెప్తుంది. ఆవిషయం ఆలోచించుదాం. యుద్ధానికి పూర్వంగూడ మార్కెట్టుకు రాజులు వ్యాపారస్తులే. వారి యిష్టాయిష్టాలమీదనే ధరలు నడుస్తూండేవిగదా: అపుడు చేయలేని యీ తారుమారును, అదేవ్యాపారులు యీ యుద్ధకాలంలో మాత్రమే చేయగల్గుతున్నారా: అపుడు సృష్టించలేని "దొంగమార్కెట్టు"లను ప్రత్యేకంగా యీ యుద్ధకాలంలో ఎట్లు సృష్టించగల్గారు: యుద్ధానికిపూర్వం వున్న దేశభక్తి (సరుకుల దాచకుండటం) యిపుడు యెలామారిపోయింది:

స్వలాభచింతతో వారు "దొంగమార్కెట్టు" వ్యాపారానికి దిగారనుకుందాం. అట్లు అంగీకరించినా ఆ వ్యాపారస్తులెందరుంటారు: వారు ఎంతసరుకును "దొంగమార్కెట్టు"లో దాచగలరు: మరీ యీ యుద్ధకాలంలో అంతా నగదువ్యాపారమేగానీ, అరువుబేరాలు అరుదులని అందరూయెరింగినవిషయమే. అట్టితరి "దొంగమార్కెట్లు" సాగించేవారు ఎంత సరుకునని కొని నిల్వపోయగలరు: ప్రజావసరాలు మొత్తములో నూరోవంతయినా నిలవచేయగలరా: బెంగాలులో "దొంగమార్కెట్లు" పట్టుకోటానికి విరిధివిరామములేకుండా ఆహారకమిటీలు ప్రయత్నించియూ, కొన్నివేల బస్తాల ఆహారపదార్థాలుగూడ పట్టుకోలేకపోయారు: అకొన్ని వేల బస్తాల ఆహారపదార్థాలు మార్కెటులోకి వచ్చినంతమాత్రాన బెంగాలుకరువు నివారింపబడేదా? విన్నవచ్చినకరువు, ఇవన్నీ మార్కెటుకి వస్తే, విన్నమాత్రమే రాకుండా, యివ్వాళవచ్చేదన్నమాట: అంటే, ఒకటిరెండురోజులు వాయిదా పడేదేగానీ, కరువు నివారింపబడేదిగాదు:

ఎంత దాచగలరు?

అదీగాక "దొంగమార్కెటు" వ్యాపారం అంతా దొంగతనంతోగూడింది. సరుకు చేర్చుకోవటంలో దొంగతనం, అమ్మటంలో దొంగతనం, నిలవచేయటంలోనూ దొంగతనమే. యిన్ని దొంగతనాలుచేసినా, ఏ మూలయినా తన రహస్యం కాస్త బయటపడితే అసలుకేపోతుంది. ఆవిధంగా విపరీతమైన నష్టాన్ని అనుభవించాల్సివస్తుంది. ఇలాంటినష్టాలు కట్టుకోగల ఏకొద్దిమందో, ధైర్యంచేసి దొంగవ్యాపారముకు దిగగలరు గానీ, అందరు వ్యాపారులు అందుకు సాహసించలేరు. అథవా అందరూ సాహసించినా, వారు, ముందు దబ్బుఇచ్చికొని దాచగల్గేది మొత్తం అవసరాలలో యేనూరోవంతు వుంటుందో: ఆ నూరోవంతు మార్కెట్టులో లేనందున మార్కెటు ధరలో న్యాయంగా ఏమాత్రం మార్పురావాలి? 100 రూపాయలు అమ్మేవస్తువు 101 రూ. కావాలి. కాని యిప్పుడు నూరు రూపాయలు అమ్మేవస్తువు 400 రూపాయలదాకా పెరిగిపోయింది.

మరేమి కారణం?

కాబట్టి పై రెండు కారణాలుగాక యుద్ధకాలంలో ధరల పెరుగుదలకు మరేదో ఒక కారణం వుండితీరాలి. అదేమిటి: అదే ఇన్‌ఫ్లేషన్ అనబడు కరెన్సీ అధిక చలామణీ అంటారు ఆర్థిక శాస్త్రజ్ఞులు. ఈ విషయం విపులంగా వచ్చేవారం చర్చించుదాం. ఆ పిమ్మట తర్వాత ఆహారసమస్యను పరిష్కరించటానికి మార్గమేమి అనే విషయమ్ము ఆలోచించుదాం.

# ★ నాటకాల పురాణం. ★

## గగ్గయ్యా తాండవం.

—స్వకీయ విలేఖరి

పెళ్ళిళ్ల సీజనుతోపాటు ప్రతి పల్లెలోను గగ్గయ్య యమ తాండవం ప్రబలింది. మొదట మొదట ఒక నాటకానికి యింకో నాటకానికి 2, 3 రోజులెడ ముండేది. మరి పోనుపోను దినమ్మూ కేళీకే అయిపోయింది. చెన్నైపట్టి - యీ రాత్రికి కేళీకిక్కడ రేపక్కడ - అన్నట్టు ప్రదర్శనాల్లో పసందుతో పని లేకుండా 'సావిత్రి నాటకం. గగ్గయ్య యముడు - నాటునుకసాను'యిది ప్రతి నాటకానికి ప్రతిఫలం. దీనికోసరం - ప్రజల పరితాపం యేమి చెప్పను ? ఆ మెరీ పాట. కామిజేరు వారం - గగ్గయ్య యమదర్శనం. యేమి సుఖం ! యేమి వుత్సాహం!! ఏమి ఆనందం!!! అయితే ఒక సందేహం మాత్రం నాకు కలవరుతూవుంది గాంధి ఆరోగ్యం మారితే, మన పల్లెల్లో రెట్లవగ్గుల ఇజాప్లేషణ జాస్తిని ఒక ప్రతీతి. దాన్నేమన్నా తగ్గించ పుణ్యం గట్టుకున్నారా యీ గగ్గయ్య అనుకుంటా.

ఇప్పటికి నాకు తెలిసినంతవరకూ అపిస్పాలిక్టుగా పురామారిగ్గా కేళీల కష్టనష్టాలు క్రింద పెద్యూలు బులోదాలలా వపుస్తాను.

24-4-44 ముంగమూరు చింతామణీ: చింతామణీ - కాంతాదేవి. రాధ - శ్యామలం, -రతిమ్మావారు ఆ వూరే, యిక్కడ యముడు దర్శనంగాలే దన్నమాట, ఖర్చులు రు 275. వసూలు రు 160 చేతిది-రు 115/..

29-4-44 నాయుడుపేట తులాభారం: సత్య-కడవ కమాల్‌పాషా, కృష్ణ- వి. యస్. ఆర్. నారద- చెన్నూపు. ఇక్కడా యముడువేషం. వి. యస్.ఆర్. పాటకాలం మాదిరి బయలుదేరే టప్పటికి యిప్పటి పదిగొట్టినందున కలెక్షన్ రు 260 ఖర్చులు 375 కాబట్టి 115 మాత్రమే చేతిది.

30-4-44 కొల్లపనాయుని పల్లెలో వారువందు దేశసేవ. అంతా మనవారు: సోమిశెట్టి, సామియేలు, సుబ్రహ్మణ్య. శ్యామల, బుల్లా వగైరా. ముందుగా రిహార్సల్సులేవు కాబట్టి దేశసేవ భగ్నసేవయింది. ఇమాబట్టిం శ్రమ మనకు పనిలేదు.

2-5-44 కలువాయి కృష్ణలీల: ఇక్కడినుండి గగ్గయ్యార్భాటు ప్రారంభం.

గగ్గయ్య కంసవధం: కమలాప్త నుదయాన కమలాకరము మాదిరి కలువాయి కళకళలాడిపోయింది. వేమూరిలో అమృత రసమూరించిన ఆయన ప్రతిభ అనిర్వాచము. సినిమాలోకంలో ఆహార నిద్రల కగ్గముగావి నవ్యతేజమున వెలుగొందు దివ్యశరీరం. విగింత విక్రాంత కీర్తిమైన తాదృశనాట్యసింహము. వీరి దర్శన ప్రాప్తం మామూలు పల్లెలకుగూడ "ట్రావెలింగు" కష్టపు రోజుల్లో లభించడం ఒక అదృష్టమే. పాత్ర పాటలే కాబట్టి స్పీచి అనర్గళంగా- వలన సపుణంగావుండి కిటింపన్నమాట.

మిగతావారంతా మామూలు మన నెల్లూరు సెట్టు. నాటకం బిరేవుండింది. అమా ఖర్చు - పోన్నలు - పేలాలు సరిపోయినవి.

4-5-44 మాచర్లవారి పాళెం కృష్ణలీల: కంస - గగ్గయ్య మిగతావారంతా మన సింహపురి సెట్టు. ఇక్కడ వసుదేవునికి - అక్కడ అనాటి రాజరాజ నరేంద్రునికిమారిన కాపీనం పూడింది. ఇది నా మహిమచూడు అంటాడట అపూర్వప్రెసిడెంటు చేసే భోగాతం అడించి హైపోటీగా, ఖర్చులు 600 వసూలు 500 పోతే చేతిది 100.

6-5-44 గునుపాటి పాళెంలో సావిత్రి. యమ- గగ్గయ్య, సత్యవంత - బుర బుక్కాల. సావిత్రి - మాస్టేంద్ర. వసూలు 700 ఖర్చులు 800. చేతిది 100. ఇవి పోతే రాసున్న కేళీలు.

14-5-44 పురమందిరాన సావిత్రి: గగ్గయ్య - లక్ష్మిరాజ్యం వగైరా.

16-5-44 రాపూరులో సావిత్రి:గగ్గయ్య. సుబ్రహ్మణ్య ప్రెమారి - శేషగిరి.

16-5-44 కలువాయమ్మ జాతరకు - సావిత్రి: గగ్గయ్య. సుబ్రహ్మణ్య కుమారి.

17-5-44 కోవూరులో సావిత్రి గగ్గయ్య - సుబ్రహ్మణ్య కుమారి.

## 'ఆదివెలమ సంఘం, నెల్లూరు'

పై సంఘము 8-5-44 తేదిన నెల్లూరులో రిజిష్టరు కాబడినది. దీనియొక్క ఉద్దేశ్యములు ఆశయాలు నెల్లూరు, చిత్తూరు, కడపజిల్లాలలోని ఆదివెలమ అంతశ్శాఖా సమ్మేళనము, ఈసంఘీయుల విద్య, విజ్ఞాన, అర్థికాభివృద్ధికి పాటుబడుట. మున్నగునవి.

ఈసంఘమునకు అధ్యక్షులు శ్రీ జి.వి. దలవతినాయుడు, ఉపాధ్యక్షులు ఈదూరు పెద్దయ్యనాయుడు, కోశాధికారి వల్లటూరు వెంకయ్యనాయుడు, ప్రధాన కార్యదర్శి నెల్లూరు వెంకట్రామానాయుడు. సంయుక్త కార్యదర్శి నాపూరు రామయ్యగారలున్నా. సభ్యులు : - సోమరాజుపల్లె రాఘవులు నాయుడు. యస్. వి. నాయుడు, జి. రాజేంద్రరావునాయుడు. వల్లటూరు కొండయ్యనాయుడు, కె. పి. ధర్మయ్య నాయుడు, తూపిలి పార్థసారథిగారలు.

ఈ సంఘముయొక్క ఆఫీసు ప్రస్తుతము గూడూరులో నుండును.

ఈ సంఘనిధికి సోమరాజుపల్లె రాఘవులునాయుడుగారు ప్రస్తుతం రు 200 లు విరాళమువేసిరి. ఈ సంఘాధ్యక్షులు జి. వి. దలవతినాయుడుగారు తన తాలూకా కొంత ఆస్థిని యీ సంఘమున కివ్వవాగ్దానముచేసిరి. ఇట్లే మరి కొందరు విరాళముల నివ్వనున్నారు. ఇతర వివరములు ముందు ప్రకటింపబడును.

సభ్యత్వ చందా సం 1 కి రు 1-0-0 మాత్రమే. నెల్లూరు, చిత్తూరు, కడపజిల్లాలలో 18 సం॥ లకు పైబడ్డ స్త్రీ పురుషులందరు సభ్యులుగా చేరవచ్చును. ఒక దఫా రు 100 లుగాని అంతకు మించిగాని విరాళమిచ్చినవారు శాశ్వత సభ్యులుగావుందురు.

ఇందుకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు కార్యదర్శి పేరుతో గూడూరుకు వ్రాయవలెను.

గూడూరు }
9-5-44. } కార్యదర్శి.

### వెంకటగిరి దుష్పాలన

## పాలచ్చూరు రైతుల దుర్భర కడగండ్లు.

అల్లబడి యిల్లబడి రొట్టైవిరిగి నేతిలోపడ్డట్టు మా గ్రామపాలన వెంకటగిరి చేతుల్లోనేపడ్డది. అంటే మహారాజ కుమార్‌గారి హస్తగతమైందన్నమాట. మా బాధలు వర్ణనాతీతము. మాకు చేపలు నాలుగు చెర్వులున్నవిగాని అన్నీ చెడిపోయి దుస్థితిలోనున్నవి. స్వర్ణముఖిలోనుంచి ప్రత్యేక కాలువవున్నది. అది పూడిపోయి యిదివరకే రిపేరుచేయక పడుస్తున్నది. అదే మాకు గుక్కెడుగోరాం మంచినీళ్లుపోసే జీవనద్ర. అయితే యెప్పడుసుమ్ముకోకుండా చేసు పిల్లా మేక అప్పాదివచ్చిన బోయి అమిడేచేసి నీళ్లు తెచ్చుకొనేవాళ్లం. ఈమధ్య కురిసిన యెక్కువ వర్షాలకు నాలుగైదు చోట్ల గెండెయివడి తెగిపోయి పిల్లరావడమే నిల్చిపోయినవి. ఇది వెంటనే రిపేరు చేయింపనియెడల గ్రామస్థులంతా గ్రామంవదిలిపెట్టి వెళ్లవలసినదే.

వేయి యెకరాలు పొలముల కావలసియున్నది. మున్నూరు రూపాయలు ఖర్చుపెట్టి 8 వందలమంది బోయిచెరువులకు గండ్లువగైరాలు పూడ్చినాముగూడ, గాని ప్రయోజనం కనుపించడంలేదు. మేమెవరితో చెప్పుకొనేదిమామకు దివానికోకు చెప్తినదాని మావూరి మీదబడి వేపిందుకు తింటాము.

ఇది యిలావుంటే "మూలేనక్క పైతాటికాయ బడ్డట్టు" రైతులాధీనందోవుంటే కింది పొలమును పెళ్లకూరు సమీపంలోవుండే రాజాగారితోటలో గడ్డి కోరానికి నానారీతులు గల్గిస్తున్నారు. మా పశువులకు, కరణాన్ని, మునసబును బెదిరించి, గడ్డాలు దుతికి, నూనె రంగరించి, కంచెను పట్టివెయ్యాలని చూస్తున్నారు. అది పోయినదంటే రామ! రామ! మా పశువులగతి దుర్గతే. కాపున అధికారులున్నూ ఎస్టేటువారున్నూ గమనించి యీ అక్రమం జరుగకుండా చూస్తారని ప్రార్థన.

—ఒకదిక్కులేనిరైతు.

## మన వైద్యశాస్త్రం.

ఫిలడెల్ఫియా వాసి డాక్టర్ జార్జి క్లార్కుగారు మన చరకం అనే వైద్యగ్రంథాన్ని గూర్చి ఈలా స్తుతిస్తున్నారు:—

"నేను చరకమునందలి ప్రతి అధ్యాయమును చదువుటవలన ఒక నిశ్చితమునకు వచ్చితిని. ప్రస్తుతకాలమందలి వైద్యులుగనుకపాలము పార్మాకోపియాలోని నవీనబౌషధములను రసాయనప్రవిహితపదార్థములను పూర్తిగా విడిచిపెట్టి రోగులయందు చరకుని విధానమునననుసరించి చికిత్సచేసినచో ప్రపంచమందలి శవవాహకుల పనియునూ, శీఘ్రవ్యాధులచే బాధపడువారి సంఖ్యయును చాలా తగ్గిపోవును."

## ప్రకటన.

యావన్మందికి తెలియచేయునది ఏమనగా:—

నా తండ్రిగారైన బత్తిని వీరాస్వామిగారు ఇప్పుడు 70 సంవత్సరముల వయస్సుగలిగి చపల చిత్తముగా(Unsound mindగా) వుండి చెప్పే మాటలను అర్థము చేసుకొనలేకనూ అడిగినమాటకు సరిఅగు సమాధానము చెప్పలేకనూ పిచ్చివారుగా మాట్లాడుచూవున్నారు. ఆయనకు అవిభక్త కుమారుడగు నేను నా పెదతండ్రి కొండయ్య చనిపోయినది లగాయితూ కుటుంబ పెత్తనముచేయుచున్నాను. నాతండ్రికి నేను ఇప్పుడు పోషకకర్తగా (next friendగా)వున్నాను. నదరు వీరాస్వామిగారు ఇతరులకు ఎవరికిన్ని దాకీ దస్తావేజులు వ్రాయించియిచ్చి వుండలేదు. ఇప్పుడు ఆయనవుండే Unsound mindను advantageగా తీసుకొని ఆయనచేత వ్రేలిముద్రలు వేయించుకొని మోసవిధముగా నిప్పల్లకుగాగాని ఎవరయినామారకేదులుగాని, ప్రోనోట్లుగాని, అగ్రిమెంట్లుగాని, అరుమానం దస్తావేజులుగాని, విక్రయ దస్తావేజులుగాని, ముచ్చలికాలుగాని, కవులలోగాని మరి ఏలాటి దస్తావేజులుగాని, వ్రాయించుకోకూడదనియూ ఒకవేళ వ్రాయించుకున్ననూ అవి చెల్లవనియూ అవి నాతండ్రినిగాని మాకుటుంబమును గాని బద్ధపరచవనియూ యిందుమూలకముగా తెలియచేయడమయినది.

అనంతసాగరం పురఫ్ కొల్ల } ఇట్లు
గుంట, తా॥ కందుకూరు } బత్తిని సరసయ్య.
2—5—44 }

## ఏలం ప్రకటన.

నెల్లూరు స్టోనుహౌసుపేటలో వుండే పెద్యూలు దాళలా దొడ్ల నర్సారెడ్డి కుటుంబం తాలూకు యిల్లు కాస్థలమున్ను కొండ్లపూడి, పొట్టెపాళెం, నెల్లూరు గ్రామాదులలోని పెట్టుభూములున్ను నె. డి. ము. కోర్టు os 730 of 1940 నెంబర్ను కమీషనరు నెల్లూరు పొగతోటలో (Tobacco Garden) వారియింటివద్ద తే 4-6-44 ఆదివారం మధ్యాహ్నం 4 గంటలకు యేలం వేయుచున్నారు. పాట పెట్టదలచినవారు, యితర వివరములన్ని కమీషనరు వారి వద్ద తెలుసుకోవచ్చును.

షెడ్యూలు.

నెల్లూరు టౌన్ స్టోనుహౌసుపేట సారెవీధిలో దొడ్ల నరసారెడ్డి వగైరాలకు హక్కుగల మునిసిపల్ డోర్ నెం 339/ఎ-1 కుగల యిల్లు కాస్థలము హద్దులు.

తూర్పు - రాజవీధి

దక్షిణం - ముత్తరాజు రామారావు వగైరాల ప్రహరి గోడ కొంతవరకు, సందుల పానకాలు, అ. సత్యనారాయణ. అ. సీతారామయ్య వగైరాల దొడ్డి గోడలు కొంతవరకు, చెరుకుమూడి లక్ష్మినరసయ్య, అ. పట్టాభిరామయ్యగార్ల దొడ్డిగోడ కొంతవరకు విస్సా రాజగోపాలరావుగారి దొడ్డి గోడ కొంతవరకు.

పడమర:- సూరి బ్రహ్మయ్య వగైరాల కాస్థలం

ఉత్తరం:- విస్సా రాజగోపాలరావుగారి యిల్లు, కాస్థలం, ప్రహరి గోడలు.

ఈ హద్దులలో వుండే వరండా మిద్దెమిద్దె కట్టుబడి 32 అంకణములుగల మిద్దెయిల్లున్ను, వంటకుగాను కట్టియుండే పెంకుటిల్లు కట్టుబడి 12 అంకణములున్ను, స్నానముల కొట్టు 8 అంకణములున్ను కాస్థలం సుమారు 200 అంకణములున్ను, ఇందులోవుండే లోంతరాతి బావియున్ను.

Wudali Vasudevaya.
*Commisioner.*


## మైకా గని కవులుకు యిచ్చుట

నె॥ డి॥ ము॥ కోర్టులో.

O. S. 427/42

రిసీవరైన నేను రాపూరు తాలూకా మనిగేరులో పై నంబరు పార్టీలకు పూర్తి హక్కుగల "శ్రీ వెంకటరమణ విలాస్" మైకా గనిలో మూడు సంవత్సరములకు కవులు హక్కు నెల్లూరులో పాత పోస్టాఫీసురోడ్డు 321 నెంబరు యింటివద్ద జూన్ 5 తేది సోమవారం ఉ॥ 9 గం॥కు యేలం వేయబడును. కావలసినవారు పాట పెట్టవచ్చును.

నెల్లూరు } కె. సూర్యలింగరావు,
21—4—44. } రిసీవరు (స్టీడు)

చైనా డాక్టర్ షహ్యాజీగారి దంతవైద్యశాల

కృత్రిమ దంతములు ఒక్కొక్కటిగాను పూర్తి సెట్టుగాను కట్టబడును. ఇవిగాక బంగారు, వెండి పళ్లు కృత్రిమదంతములతో జతపరచి కట్టబడును. ఇవి అసలు దంతములవలె నుండుటయేగాక నోటిలోపల ప్లేటు ఏమియు వుండదు. భోజనము చేయుటకు యెప్పటివలెనే సౌఖ్యముగ యుండును. అన్ని విధములైన దంతవ్యాధులు శాస్త్ర సమ్మతముగా చికిత్స చేయబడును. దంతములు నొప్పిలేకుండా తీసివేయబడును.

ఒకసారి చూచిన మీకే తెలియగలదు.

కోమలవిలాస్ మిద్దెమీద :: ట్రంకురోడ్డు :: నెల్లూరు.

స్వాగతము

ఈ విశాల ప్రపంచములోని స్త్రీ పురుషులకు ఒక జ్యోతి శారీరక, మానసిక, ప్రాపంచిక, వేదాంత, వైదికములగు ఏలాంటి సంశయములనయినను అద్వితీయమగు జవాబులతో, గౌరవంగా గూఢముగా, నివారించుట ప్రశాంతము. వెంటనే తెలిసికొనుడు.

ఇందు విషయ కుశలతకై రుసుము రూ. 2 లు.

సహజ జ్యోతిష్య. డా. టి. రామచంద్రరావు.
మిరియాలపాలెం, ఒంగోలు.

## "నేను యింకా జైలులో వున్నట్లే....."

గాంధీజీ యీనాడు ప్రతివారికీ.

"నేను యింకా జైలులోవున్నట్లే భావించండి" అనే సందేశమిస్తున్నారు.

వివిధ సమస్యలమీద మహాత్ముడు యింతవరకు ఒక నిర్ణయానికిరాలేదు. 22 మాసాల జైలు జీవితం అనుభవించినందున, "ప్రతి విషయమును గురించి అమూలాగ్రముగా తెలుసుకోవాలి. నేను ఏ కార్యక్రమమునకు గడంగను." అంటూ "నా చెవులకు మాత్రం వినటానికి స్వాతంత్ర్యం యిచ్చి, నాలుకను మాత్రం అంతా తెలుసుకొనే దాక, కట్టివేసి వుందురా" అన్నాడు బాపూజీ.

బాలభాహంకృతగల్పితవిందావక్షనిధియగు "అఖిల భారత కాంగ్రెసు దార్శని"అను పుస్తకముకు 100 పేజీల జవాబును జైలులోనే తయారుచేసి, వైస్రాయికి పంపారట బాపూజీ.

## జూహూకు గాంధీజీ చేరాడు.

(1 వ పేజీకొరవ)

కృపలానీ, మున్షి, అయన భార్యమున్నగువారంతావచ్చి మహాత్ముని దర్శనం చేసుకున్నారు.

కమ్యూనిస్టుపార్టీ తరఫున బాటిల్‌వాలావచ్చి, జోషీవద్దనుండి ఒక వుత్తరం, కమ్యూనిస్టు వాఙ్మయముమహాత్మునికిచ్చి వెళ్లారు.

డాక్టర్లు అయన ఆరోగ్యాభివృద్ధి నాకాంక్షించి అంక్షలుపెట్టారు. ఇక పదిహేను రోజుల పాటు గాంధీజీకోరిన వ్యక్తికి తప్ప ఇతరులకు దర్శనం లభించదు.

6 తేదీ సాయంత్రమే—విశదరైన తేదీనే-ప్రార్థనలు అయిపోగానే, "హరిజననిధి"కి విరాళాలివ్వమని చేతులు జాపాడు మహాత్ముడు. పెద్ద మొత్తం ప్రోగయింది. ప్రతిరోజూ యిట్లేచేస్తున్నారు.

సోమవారంనాడు డాక్టర్ కోయాజీగారు మహాత్ముని "ఎక్సురేపరీక్ష"చేసి యిలా ప్రకటించారు.

"ఎక్సురే పరీక్షవల్ల గాంధీజీ హృదయకోశం కొంచెంగా వుబ్బినట్లు, రక్తనాళములు స్తంభించి వున్నట్లు తెలుస్తున్నది. మానసికంగాను, శారీరకంగాను ఆయనకు చల్లని సముద్రతీరంలో సంపూర్ణమైన విశ్రాంతి అవసరం".

"గాంధీజీ వుల్లాసంగా కనిపించుచున్నా ఆయన శ్రేయస్సు గోరియే పదిహేను రోజులవరకు గాంధీజీతో ఇంటర్వ్యూలు చేయవద్దని వినయపూర్వక విన్నపము"ను ప్రకటించారు డాక్టర్లు.

గాంధీజీ, వారి అనుచరబృందం గురువారం పూనానుండి బొంబాయి మీదుగా జూహూచేరారు. ప్రయాణం సుఖప్రదంగా జరిగింది. రెండవతరగతి పెట్టెలో ఎక్కిన గాంధీజీ మూడోతరగతి రైలు లోనే బొంబాయికి ప్రయాణంచేశారు.

"నేను ఇద్దరు డాక్టర్ల మధ్య ఇరుక్కున్నాను," అంటూ పత్రికావిలేఖరుల కేమీ చెప్పలేదు గాంధీజీ. దాదర్‌నుంచి మతుంగావైలు స్టేషనుదాకా నడచి వచ్చి, ఒక 12 సంవత్సరాల బాలుడు తల్లిదండ్రులిచ్చిన కాలణాలు, పైసాలు కూడబెట్టుకున్న దాంతో ఒక సంచుసుకొన్న బాపూజీకి బహూకరించాడు.

'నాకోసమే తెచ్చావా' అని గాంధీజీ ఆ బాలుని అడిగితే "అవును, దాన్ని మీ యిష్టప్రకారం వినియోగించుకోవచ్చు అని బదులు చెప్పాడు.

ఆంధ్ర ఆయుర్వేద

## వైద్య విద్వాన్ పరీక్షా ఫలితములు.

గత మార్చినెలలో జరిగిన వైద్య విద్వాన్ పరీక్షలందు ఈ దిగువ నెంబర్లు కలవారు ఉత్తీర్ణులైరి.

5, 7, 9, 11, 19, 21, 22, 28, 30, 31, 32, 34, 35, 36, 37, 39, 50, 52, 54, 55, 56, 57, 59, 76, 80, 83, 84, 86, 88, 97, 100, 102, 103, 104, 106, 108, (36 మంది)

19-5-44.
బెజవాడ.

కం. విష్ణువర్ధనరావు,
పరీక్షా కార్యదర్శి.




### బస్సుల దుండగాలు

ఇది నానాటికీ జాస్తి అయిపోతూంది. కంట్రోలు అంటే బ్లాకు మార్కెట్టన్నమాటే గదా! ఏవస్తువుకైనా కంట్రోలు వచ్చిందంటే యిక ఆ వస్తువు మనకు అందుబాటులోనికి రాదన్నమాట. కంట్రోలుకుముందు రూపాయ ఖరీదు అనుకోండి. అర్ధరూపాయకు కంట్రోలు చేస్తారు. ఆక్షణంనుండి ఆవస్తువు మనుగులోకెళ్లి రెండు రూపాయలు కావలంటే మూడురూపాయలవుతుంది. అసలు దానికి ధర నిర్ణయమే లేకుండాపోతుంది. కొన్నవారుకాని అమ్మినవారుగాని దొరకరు. కేవలం రాక్షసులకోటి మధ్యలో యుద్ధమైపోతుంది. అలాగే బస్సుల్లోగూడా అయిపోయింది. మైలు కర్షణ అని గవర్నమెంటు నిర్ణయించింది. ఆ ప్రకారం ఎంతమంది యిచ్చిపోతున్నారో చెప్పండి చూదాం! బస్సు 9 గంటల కయితే టికెట్లు 6, 7 గంటలకే అంటే 2, 3 గంటల ముందుగానే అమ్మబడితాయి. టికెట్టును యెంతపెట్టి కొంటారో కొనే అయనకే తెలియాలి. కొన్నాతర్వాత అయన అవస్థ అంతా యింతాకాదు. బస్సు సమయానికిరాదు. రిపేరీలోవుంది. అసలు వస్తుందోరాదో అగమ్యగోచరం! టికెట్టమ్మి నాయనయేదీ? త్రిశంకి స్వర్గమన్నమాట. వేరే విధంగాపోదామా అంటే టికెట్టుకొన్నారుగా! యీ సంకటంలో ప్రతి బస్సు స్టాండులోను తాండవిస్తూవున్నది. ఈ కంట్రోలు సాధారణంగా జేసికోని యెన్ని దుండగాలు జరుగుతున్నవో లెక్కలేదు. ఒక్కోచోట వల్లకుగానే జరుగుచున్నవి. మచ్చుకు గూడూరు గుర్రేటి సుబ్రహ్మణ్యంగారికి 12-4-44 తేదీ యునైటెడ్ బస్ సర్వీస్ టికెటు నెం. 219773 ను రు 0-2-0 చార్జీతో గూడూరు మనుబోలుకు టికెట్టు యిచ్చారు. ఆ మనుబోలు గూడూరుకే 14-4-44 తేదిన బస్ నెం. 66 లో నె 21705 రు టికెటుతో రు 0-3-0 ల ఛార్జీ తీసికున్నారు. ఇది చట్ట విరుద్ధమే కదా.

ఏది యెట్లున్నా ఒకపెద్ద అరవరాని దుండగం మాత్రం బస్సుల్లో జరుగుతూంది. ఎవరైనా సరే "యిదేందయ్యా యీ అన్యాయం" అని సాహసించి అడిగారా? వారిని యిక యీ జన్మలో ఆ బస్సులో యెక్కించు కోరన్నమాట. బస్సులో చోటు వుండీంది లేకుండ పోతీంది. ఈ విధంగా బస్సు కండక్టర్లు సంపూర్ణ నిరంకుశం అవలంబించి వారి కనుసన్నలలో మెలగు మిత్రులకు తప్ప బస్సు ప్రయాణం మిగత ప్రజలకు అందుబాటులో లేకుండా జేస్తున్నారని దృఢంగా చెప్పగలము. కాబట్టి గవర్నమెంటువారు యీ దుండగాలను అన్ని విధాలా పేటాడి బస్సు ప్రయాణాలు ప్రజల కందరికీ అందుబాటులో వుండు లాగున చేయడం మొదటి పని అని తలుస్తా.

### రేషనింగు

టవునులో రేషనింగుయీ 28 తేదీనుండి ప్రారంభమవుతుంది, బత్తెపుకార్డుల పంపకం యీరోజునుంచి ప్రారంభిస్తున్నారు.

కార్డులు పుచ్చుకొన్నవారు తమ కార్డులను దగ్గర వున్న రేషను కొట్టువారికిచూపి, అతవద్ద రిజిష్టరు చేయించుకోవాలి. ఒక్కొక్క రేషనుకొట్టు వ్యాపారస్థుడు 500 కార్డులె రిజిష్టరు చేసుకుంటాడు. టవును మొత్తంమీద 21 చిల్లర అంగళ్ళే. ప్రబలమైన కారణముంది! నమూనాలో రేషనింగు ఆఫీసరుకు దరఖాస్తుపెట్టుకొని, మంజూరైననే తప్ప మరొకకొట్టులో పియ్యము యివ్వరు.

హోలుసేలు సప్లయర్సుగ "నెల్లూరుజిల్లాకోఆపరేటివ్ హోల్ సేల్ సొసయిటీవారు 10 రేషను కొట్లకు, ఆత్తివరపు వెంకట్రామరెడ్డిగారు 11 కొట్లకు నియమింపబడ్డారు.

### మైదాకు గోల

స్టోర్సులో సరే యిప్పటికి అమ్మకానికి రానేరు గదా రొక్కెంవాళ్లకుగూడా యివ్వాల్సిన ఆ 1 తేదీకైనా యివ్వకుంటే రొక్కెలు దినాల్సిన రోగుడు

> ## పెళ్ళిళ్ళ పురాణం ★
>
> చిత్రగుప్తుడు

నిడిపల్లూరు తేజాల రమణారెడ్డిగారి కుమారుడు, కుమార్తెనున్నూ-పొన్నెంపాడు చిల్లమూరు ముద్దు కృష్ణారెడ్డి కొమార్తె, కుమారునికిన్నీ 5 తేది నెల్లూరు సంస్కృత కళాశాలలో వరసత్రీదేవి సన్నిధిలో వివాహాలు జరిగినవి. వేణుగోపాలస్వామి దేవాలయంకంటే యిక్కడ అన్ని వసతులు బాగున్నవి. ఈ సందర్భములో పెండ్లి కర్తలు వారసగు "జమీన్‌రైతు"కు రు 40 లు విరాళమివ్వడమేగాక, సంస్కృత కళాశాలకుగూడా రు 40 లు సమర్పించడం గమనించదగినది. ఇక్కడ వివాహాలు యిక్కడ జరిపి కళాశాలకు ఎల్లరు సహాయపడడం అత్యవసరమని మా యభిప్రాయం, అంతేగాదు; వధూవరుల పేరులో శాశ్వతంగా ఒకస్కాలరు షిప్పు ఏర్పాటు జేసి వారి వివాహ స్మరణను స్థిరీకరించడం మంచిదనిగూడా మా సలహా.

తుంగా శేషురెడ్డిగారి కుమారుడు వెంకట్రమణారెడ్డిగారికిని, కొత్తూరు యర్రంరెడ్డి కోదండరామరెడ్డిగారి పుత్రిక సీతాలక్ష్మమ్మగారికిని 7 తేది పత్తివారి తోటలో వివాహంజరిగింది.

ఇక్కడ పౌరోహిత్యాన్ని ఆర్యసమాజ ప్రచారకులు విద్యాసాగర్‌గారు నెరవేర్చినారు. వివాహంలో శాస్త్రోక్త విధులనంతా సదస్యుల కెరుక పరచడమేగాదు, వధూవరుల బాధ్యతలను ప్రమాణాలనువారికి తెలిసేట్టుజేసి కార్యం నడిపారు. ఈ ప్రాంతలో బ్రాహ్మణేతరుల పెళ్లిళ్లో సప్తపది జరిపే ఆచారంలేదు. అదిలేనిదే వివాహవిధి పూర్తికానట్టు శాస్త్రం అంటుంది. వీరు ఇక్కడ సప్తపదినిగూడా జరిపారు. కాని ఉత్తర హిందూస్థానంలో మంగళ సూత్రధారణం లేదు, జీలకర్ర, బెల్లము నెత్తినబెట్టే పద్ధతిలేదు. దీన్నే యిక్కడ ముహూర్త ప్రదానమంటారు. ఇట్లే కొన్నికొన్నిల వారికి మనకు శాస్త్ర ఆచారాల్లో భేదముంది. దీనికి కారణం వెనక ఉత్తర హిందూస్థానంలో ఆర్య సాంప్రదాయం పాడుకొనిపోయి, దాక్షిణాత్యంలో అంతకు ముందున్న శాస్త్రోదార పద్ధతుకేనిల్చిపోయి వుంటవి. కావున మన వివాహాలలో చక్కగా చదువుకున్న పౌరోహితులచేత యీ విధమైన పక్కీలో పౌరోహిత్యం చేయిస్తే అచార పద్ధతులు భిన్నం కాకుంటవని మా యభిప్రాయం. మనకు ప్రధానం మాంగల్యధారణం. అయాచారమే వారికి లేనప్పుడు వారి పౌరోహిత్యం మనకు బాంఛన ప్రాయంగానే వుంటుంది. అయితే అలా చదువుకుని లౌకికజ్ఞానం గల పౌరోహిత్యులను సంపాదించాలె, అంతమాత్రం మన సనాతనులు సహ్యంచేయలేరా? చేయలేకుంటే ఉత్తరాదిన చదువుకున్న కమ్మ పౌరోహితులు ఉండనేఉన్నారు గదా? ఈ విషయమై ఆలోచన పెద్దలకే వదలుతున్నాను.

ఏమి కావాలి? అక్కడక్కడా అంగళ్లలో వుండంటున్నారు. కాని అందరికీ అగుపడడంలేదు. ఏదెట్లున్నా యీమైదాకు రేటు కుదిరి స్టోర్సు కొచ్చేవరకు యుద్ధం పూర్తయ్యేట్టుగావుంది.

### జన్నవాడ నందిసేవ

నందిసేవ యీనెల 20 తేది అని కొందరనుకుంటున్నారు. కాదు 19 తేదీననే జరుగుతుంది.

### అసలు సంగతి

నంబివెల్లి - వల్లంరెడ్డి వెంకట కృష్ణారెడ్డి చెప్పలేట్లాలపూర్తి, ఇకపెద్ద గేషలోవుంది. వచ్చే మాట.

—విమర్శకుడు.

### గతవారం రెడ్డి బాల వితంతువు.

గతవారం రెడ్డి బాల వితంతువుకు వరుడు కావాలని వ్రాసి టించాము. ఇక యీ విషయమై ఎవరూ వ్రాయవలసిలేదు. అవసరం లేనివారికి జవాబులివ్వలేము, క్షమించండి.

— "రెడ్డి"
C/o. జమీన్ రైతు

## పల్లెటూళ్లు.

### కొల్లమనాయుడుపల్లె

మొన్న 6 తేది వార్యంలు "దేశసేవ" ప్రదర్శించారు. అదంతా యుద్ధకోలాహలం. కాబట్టి దాన్తో మనకేమి సంబంధంలేదు. నాటకంగూడా యుద్ధ కాంతకు సంబంధించిందే. అయితే ఆక్టరైదో ఆహ్వానిస్తే పాపం! వాళ్ల పిలుపు లోపివేయలేక వెళ్ళినదాస్తి.

ఆదొక చిన్నపల్లె. ఇక్కడ "పురికిని ప్రాణము కోమటి" కాదు; "పురికిని ప్రాణము కరణము" అయినాడు. అంతా అతనొక్కడు. టీపార్టి, డిన్నరు అన్నవట్నమాసాలవహినే జరిపాడు శంకరయ్య. వచ్చిన అతిధి అభ్యాగతుల మర్యాదలకేమి లోటులేదు. మాలకొండారెడ్డి, తహసీల్దారు, డి. యి. ఓ. మున్నగు అధికార బృందమంతా విగింది.

నాటక ప్రస్తావన:—పేరు "దేశసేవ" రచయిత కైస్తవ బ్రహ్మయ్య, ఉద్యోగ స్వీకరణకోరకు పాపం! తంటాలు బడ్డారు. "ఉదర నిమిత్తంబహుకృతవేషం"

యుద్ధ వాయకుల ఉపవహాలన్నీ దొప్పించడంవల్ల కథ అతుకులుగా వుండక తప్పదు. నటకులంతా నెల్లూరువారు. మధుసూదన, శ్యామల పాత్రలు బాగున్నవి. అందే సోమిశెట్టి నరసింహులు, సుబ్రహ్మణ్య కుమారీలన్నమాట. మన బుర్లా చేంబర్లేను మేకప్ అప్పటంగావుంది. లక్ష్మికాంతంట మెప్పట, తక్కినవారుగూడా దరాన్నిలాగినవారే. వీరిలో సప్పంగా నటించినవారికి బహుమతుల కోసం తహసీల్దారు రు 200 లు వసూలు చేశారట. ప్రథమ, ద్వితీయాలు మధుసూదన శ్యామలగార్లకుందవచ్చు. ఈ బహూకరణ పద్ధతి నటకులకు ప్రోత్సాహాన్నిస్తుంది. దాచూరువారు నరసింహులుశెట్టిగారికి ఒక ఉంగరం బహూకరించారు. ఎవరన్నా చదువుకున్నవారు నాలుగు ముక్కలుచెప్పి యిచ్చివుంటే బాగుండేది. మొత్తానికి బ్రహ్మయ్య పట్టుదలమెచ్చుకోతగ్గది. ఇక శెలవు.

—మా విలేకరి.

### నరసింహులకొండ

మొన్న తిరునాళ్ళకువచ్చిన ప్రజను వాళ్ల వీళ్లు అనే భేదబుద్ధితో చూడాలు ఒక సత్రంఅమ్మగారు. దేవుడికి అందరూసమానులే. లాచేయడంన్యాయం కాదని యికమీదటనైనా ఆ భేదబుద్ధి చూపకుందురని మనవి.

—ఒకభక్తుడు.

### ఇందుకూరుపేట

శ్రీభారతీగ్రంథాలయమువారి ఆధ్వర్యాన నెల్లూరు జిల్లా గ్రంథాలయ మహాసభ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన యీ నెలాఖరువారంలో జరుగును.

— కార్యదర్శి

### నాయుడుపేట

శానిటరీ యిన్స్పెక్టరు శేషయ్యగారి సైకిలంతకంటే పాలవాళ్లమీదకి దండయాత్రమంటూ పరిగెస్తుంది? ఇదీ అందరిమీదకు కాదు.

ఆ పెంటెత్తేవాళ్లు - ఆ యీనాదివాళ్లు - వాళ్లపిల్లలనేమి వూరంతా గోల! ఈ వదవికే యింత అలజడి పుట్టిస్తే జిల్లా స్వామీ! రాము కేకం దిసికొనే ఒక ప్రజాసేవకుడని మెడిలో వెంచుకొని-ఉత్తముతోనైకే మాత్రమేమి - దేవుని కృపవలన ప్రజాసేవచేసేందుకు అవకాశం లభించిందని గర్వపడుతుంటిగాని.........

—సాయుడు

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అన్నార దాధనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. పథ్యలు పడనవసరంలేదు. వారం మందు రు 5-0-0

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

ప్రజల ఆదరంపొందిన వస్త్రాలయం

శ్రీ

దివాకర స్టోర్సు

ట్రంకురోడ్డు : : నెల్లూరు

# రాక్షస మూక!

## రావులపాడులో రైతులే జోషీముఠానోరు మూయించారు.

కృష్ణాజిల్లా రావులపాడు గ్రామం మా'రెక్'పిరేట' అని బంకాలు గొట్టుకొనే భయ్యాలకు, రైతులే పీక నొక్కారు. పితకృూాక్రమం బెట్టిరన.

రైతులను జోషీ భయ్యాలు ఎల్లు గోతిలోద్రోయు చున్నారో తెలిపి, కమ్యూనిస్టు విష కౌగిలినుంచి రైతులను తప్పించి, రైతాంగ రైతవ్యమును పెంపొందించ కంకణం గట్టిన ఆంధ్రరాష్ట్ర రైతు సంఘము పిలుపు ప్రకారం, జాతీయ యువకులు, రైతుసేవకులు అప్పూర్లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభకు అమ్మేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

ఈ సభను భగ్నం చేయుటానికి, జిల్లాలోనివాల్లు మూలలనుంచి, సాయుధులగు రాక్షస మూక సెంపు వంపలమరిపి, అనాటి హృదయానికి ఆహ్వాన పంపారు, రాక్షస నాయకులవలసు, జిల్లాపార్టీ నాయకులు,

ఇది స్థానిక రైతుసేవకులు తెలుసుకొని, చుట్టు పెట్టు గ్రామరైతు, కూలీలకు, గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు, "రైతులకే నా రాక్షస మూక కయ్యం" అని పనములు చిగించారు. అంతు తేల్చుకోవాలని దృఢ సంకల్పులయ్యారు. 600 మంది రైతులు, ముల్లు గర్రలతోవచ్చి, ఉపన్యాస వేదికను కొందరు కాపలాగాసారు. లాఠీ పాటలో రాక్షస మూకచుట్టూ, మనిషికి నలుగురేసి నిలబడ్డారు.

ఉపన్యాసం జోరుగా సాగిపోయింది. జోషీ ముఠాకు బహిరంగ సవాళ్లు వినరబడ్డాయి. ఒక్క కామరేడుగూడకుడు అనలేదు. కయ్ మనలేదు. సమాధానం అంతకు ముందేలేదు.

"చెరపకురా చెడెదవు" అన్నట్లు, సభను చెర గొట్టబోయి, తమ పరువు మర్యాదలు చెడగొట్టు కున్నారు.

తమను అవమాన పరచిన రావులపాడుకు శాస్త్రి జరపాలని స్థానిక రాక్షసయోధులకు "గొరిల్లా లక్షలు" యిచ్చారు. దాటుమాటున, అర్ధరాత్రివేళ, అలనాటి మీటింగులో తమ్ము ఎదిరించిన పెద్దల "గడ్డివాములు" తగల బెడుతూన్నారు యీనాడు. రైతులనేగాక, పశువులనుగూడ క్షోభింప చేస్తున్నా రన్నమాట.

ఈరావులపాడు వృదంతమయినా ఆంధ్రరైతాంగ పుకంట్లు తెరపించి, కమ్యూనిస్టులంటే ఎట్టివారో తెలియపరచుగాక! (ఘ. వి.)

## ఆంధ్రరాష్ట్ర టీచర్ల ఫెడరేషన్

ఏడవ ఆంధ్రరాష్ట్ర టీచర్ల ఫెడరేషన్ వార్షిక సమావేశం ఈనెల 6 తేదీన నెల్లూరు టౌనుహాలులో శ్రీ వి. పి. నారాయణస్వామి నాయుడుగారి అధ్యక్షతన జరిగింది. సభను శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ప్రారంభించారు. మధ్యాహ్నం విద్యార్థులచే వ్యాయామ ప్రదర్శనం గావింపబడెను. సాయంత్రంసమావేశంలో "సార్జంటు నివేదిక" మీద, చక్కని చర్చ జరిగింది. ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్యగారు చర్చను ప్రారంభించారు. చాలామంది ఉపాధ్యాయులు చర్చలో పాల్గొన్నారు.

మరునాటి సమావేశంలో, గాంధీజీ విడుదలకు సంతసమును తెల్పుచు తీర్మానం గావించిన పిమ్మట, కస్తూరిబా గాంధి మరణముకు సంతాపంవెలిబుచ్చారు

సార్జంటు నివేదికను త్వరలో అమలు జరపాలని, కమిటీసూచన్లు, ప్రైవేటు స్కూళ్ల ఉపాధ్యాయులకుగూడ ప్రభుత్వ విద్యాసంస్థలలోవలెనే ఉద్యోగభద్రత, ఇతర నియమాలు వుండేట్లు చెయ్యాలని, ప్రావిడెంటు ఫండు 16 వ వంతు యిప్పించాలని, ఆంధ్రరాష్ట్రముకు ప్రత్యేకంగా ఒక S. S. L. C బోర్డు, టీచర్ ట్రెయినింగు స్కూలువుండాలని, ఆంధ్రవిశ్వవిద్యాలయం వ్యాయామ విద్యలో ఒక డిగ్రీ కోర్సు, డిప్లొమా కోర్సు ప్రారంభించాలని, ప్రయివేటు సంస్థలలో పనిచేయు టీచర్లకుగూడ ప్రభుత్వకపాధ్యాయులవలె డియర్‌నెస్ అలవెన్సు ఇచ్చుటకుగాను ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటులు ఇవ్వాలని కోరుచూ తీర్మానించారు.

నూతన సంవత్సరమునకు శ్రీమామిడిపూడి వెంకటరంగయ్యగారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

—మా. వి.


**జమీన్‌రైతు చందా:**

| | |
|---|---|
| సంవత్సరానికి | 5—0—0 |
| అర్ధ సంవత్సరానికి | 2—12—0 |
| విడి ప్రతి | 0—1—0 |

మీ ఆరోగ్యానికి గ్యారంటీ! ★

శక్తిమయి

(డాక్టరు పరీక్షితాగినది)

బలము, ఆరోగ్యము, ఉత్సాహము, తేజస్సు, నిత్యయౌవనము, ఆనందము ప్రసాదించే శక్తి ప్రదాయిని శక్తిమయి (లేహ్యం) 20 రోజుల టిన్ను 3 రూపాయలు మాత్రమే.

సూరజ్ ఫార్మసీ,

వాషర్‌మెన్‌పేట : : మద్రాసు.

నెల్లూరు, కృష్ణ, గుంటూరు, గోదావరి, వైజాగ్ జిల్లాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్స్:—

కావలి బ్రదర్స్,

గూడూరు (నెల్లూరుజిల్లా)

ఎల్లప్పుడు సాకమ్మాస్ కాఫీ వాడుడు

కృష్ణా అండ్ కో.,

బుక్‌సెల్లర్సు etc., ట్రంకురోడ్డు (పార్కుప్రక్కన) నెల్లూరు.

మావద్ద అన్నిరకముల స్కూలుపుస్తకములు స్టేషనరీ సామానులు రోజు అవసరాలు ఎవరికి యే రకము కావలసినను చౌకధరలకు దొరకును.

నవ యౌవనము

ధాతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసిని యుక్తమైన ఔషధము. వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును రతిక్రీడయందు సాటిలేని ఆనంద మిచ్చును. డబ్బి రు. 1-0-0.

మదనమంజరిఫార్మసీ, సైనాబజారు, మదరాసు

నెల్లూరు: ఆర్యఫార్మసీ, ట్రంకురోడ్డు.

భీమవరము: మాదేవర్తి నాగేశ్వరరావు అండ్ కో.,




గనో - అరిపటి

గనోరియావలన బాధపడువారి పాలిటికిది సంజీవి వంటిది. అపూర్వమైన దేశీయ మూలికలతోను, వంగం, శిలాజిత్తు, కర్పూరం మొదలగు వస్తువులతో చేయబడినది. అతినమ్మకమైన మందని పూచీ యివ్వగలము.

సోల్ ఏజెంటు:

బి. ఎస్. రంజన్ అండ్ కో.,

పో. బా. 1223, మద్రాసు.

* నెల్లూరు వినాయకలో *

9-5-44 నుండి ★ 3 వ వారము

జయప్రదముగ ప్రదర్శింపబడుచున్నది.

ప్రతిభావారి మహత్తర పౌరాణిక చిత్రం.




# Announcement.

★

We have pleasure in announcing the opening Shortly of our new Concern,

**THE NOVELTY DRESS HOUSE**

**Opposite to the Andhra Bank**
**Trunk Road, Nellore.**

*We wish to deal in **Ready made Dresses**, that will best suit your tastes and requirements, and*

***We earnestly***

SOLICIT YOUR KIND PATRONAGE.

ది నావల్టీ డ్రస్ హౌస్,

(రెడిమేడ్ దుస్తుల షాపు)

ఆంధ్ర బ్యాంకు యెదుట. ట్రంకురోడ్డు : నెల్లూరు.

మొలలు ★

లాటీలు ★

భగంధరాలు ★

ఆపరేషన్ లేకుండా సునాయాసంగ కుదర్చబడును. ఫీజు మాత్రం ఫ్రీకే చికిత్స చేయుదుము. వెస్తురోజున్నాపదే 18 రోజుల్లో గ్యారంటీగా బాగుచేయబడును.

వైద్య విద్వాన్, ఎం.ఎ.జి.

డాక్టరు యస్. వి. రాజన్. ఐ. యం. పి.

176 హాస్పిటల్‌రోడ్డు - నెల్లూరు.